# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాంమధు.

సంపుటము ౪.
సంచిక ౪౭.

కాకినాడ:—శనివారము, నవంబరు, ౨౬, ౧౯౨౧.

చందా సం॥ రు ౩.
విడిసంచిక అ ౧.

## ఓమ్.

కరుణానిధీ! మేము ఎప్పటి కప్పటికి సుఖము ను శాంతిని కోరుచున్నాము. క్లేశమున్న భయము కలుగుచున్నది. మనస్సు కేవలము శరీర సుఖాధీనమై పురోగమనమునకు ప్రోత్సాహము నొసంగుట లేదు. మార్గాయాసమును తీర్చు కొనుటకై చేన చెట్టు నీడనే కుటీరమును నిర్మించుకొని కూర్చుండ యత్నించుచున్నాము. పోవలసిన దూర మెంతయో యుండునే సుఖాపేక్షచే నడుమనే నిలువ జూచెడు మా అలసత్వమును వారద్రోలుము. విషయ లోలత్వము నుండి మా మనస్సును తప్పింపుము. నీ యిష్టాను గుణము గా ప్రవర్తించెడు శుభ బుద్ధిని ప్రసాదింపుము. కష్టములకై జంకక ధైర్యముతో ముందుకు సాగెడు బలమును అనుగ్రహింపుము, రక్షింపుము.

ప్రధాన విషయ మేమి:—

దీర్ఘములైన ప్రార్థనలచే భగవంతుని మెప్పింప వచ్చునని కొందరు తలంతురు. ఉపవాసవ్రతములచే ఈశ్వరానుగ్రహము బడయవచ్చునని కొందరి ఉద్దేశము. శరీర శోషణము వలన పరమేశ్వరుని దయను సంపాదింప వచ్చునని కొందరు భావింతురు. భక్తి సంపాదనకీ పనులు కొంత కొంతవరకు తోడ్పడ వచ్చును. కాని భక్తిలో ప్రధాన విషయ మేమి? అతని యొక్క ఉద్దేశమును నెరవేర్చుట. ఈశ్వరేచ్ఛకు వ్యతిరిక్తముగా చరించుచు ఇతర కార్యము లెన్ని చేసినను కొసాంతయునను ప్రయోజనము లేదు. చెప్పిన మాట వినని సేవకుడు ఎంత చురుకుదనము గల వాడయిన నేమి? ఎంత పాటు పడువాడయిన నేమి? యజమానికి అతడు పనికి మాలిన వాడే గదా? అట్లే దాన, వ్రత, అర్చనాది కార్యము లెన్ని చేసినను ఆతని ఆజ్ఞను పెడచెవిని బెట్టిన తరువాత మనము భక్తులము కాజాలము. భక్తిలో ముఖ్య విషయము ఈశ్వరాజ్ఞా పరిపాలనము. ఆ జగజ్జనకుడు మన హృదయమును కోరుచున్నాడు. అది తప్ప మిగిలిన వెన్నియో ఆతనికి కొల్లలుగా నియ్య జూచుచున్నాము. ఎన్నడు మన హృదయ పద్మమును ఆయన పాదముల కడ సమర్పింతుము?

సంతుష్టి చెందేవు సుమా!

సంతుష్టి ఆత్మోన్నతికి గర్భ శత్రువు, నే నింత సత్యసంధుడను గదా యని, నే నింత వినయ సంపన్నుడను గదా యని, నే నింత దయావంతుడను గదా యని, నే నింత పవిత్రుడను గదా యని, నే నింత జితేంద్రియుడను గదా యని సంతృప్తి జెందెదవు సుమా. సంతుష్టిని పొందినచో ఇక అభివృద్ధి ఆగిపోవును. అభివృద్ధి ఆగిపోవుటయే గాదు. నీ హృదయ పద్మమును అహంకార శత్రువు ఆక్రమించి నిన్ను అధోగతికి నీడ్చుకొని పచ్చును.

పా. న.

---

# స్వీయ చరిత్రలు.

—:o:—

దేశభాష లన్నిటిలోను మిన్నయని యెన్నఁబడిన యాంధ్రభాషయొక్క మాధుర్యమహిమ మెట్టిదో యెఱుఁగుటకు స్థాలీపులాక న్యాయమున నొకటి రెండు పద్యరత్నములే చాలును. కాని, అంత మాత్రముచేత మనము సంతృప్తినొంది యూరకుండరాదు. ఏలయన, దేశాభ్యుదయమునకు వాఙ్మయాభివృద్ధి ప్రథమసోపానమని బుద్ధిమంతులు నొక్కి వక్కాణింతురు. పూర్వకాలమున భరతమాత విద్యానాగరికతాద్యనేక విషయములందు మార్గదర్శినియై, యౌన్నత్య శిఖర మధిష్ఠించి, దిగ్దంతిదంత విశ్రాంతకీర్తిఁ గడించెనుటకు, వేదాది మత గ్రంథములును, రామాయణాది మహాకావ్యములును, భాగవతాది పురాణ రత్నములును, శాకుంతలాది నాటకరాజములు నేఁగదా ముఖ్యాధారములు. కాబట్టి యెన్నివిధముల భారతీదేవికి సేవసల్పిన, నన్నివిధముల భారతదేశమునకు సేవసల్పుటయే యని చెప్పనొప్పు. ఆంధ్రభాషాయోష సంపూర్ణ యౌవన భాగ్యోపేతయై, నవనవాభరణ భూషితయై, సర్వాంగ సౌందర్య శోభితయై విరాజిల్లినప్పుడే, యాంధ్రమాత యమందానందము నొందు. కావున, నాంధ్రులెల్లరు దమ తమ విద్యాబుద్ధి శక్తులను మాతృసంప్రీతికరంబుగ వినియోగించి ధన్యులగుటకంటె బ్రశంసనీయమగు నంశ మెద్ది?

అట్టి ధన్యతఁ గాంచిన మహనీయులలో నగ్రగణ్యుడు శ్రీ కందుకూరి వీరేశలింగకవి యని నా యభిప్రాయము. నూఱుమంది కవులును బండితులును గలిసి యొనర్పనేరని యుపకార మాయన యొక్కఁడే సలిపి, ఆంధ్ర వాఙ్మయ చరిత్రములో నూతనశకము స్థాపించి, మాతృభాషా సేవకాదర్శభూతుఁడై, యజరామరంబగు యశస్కాయంబున దేజరిల్లుచున్నాఁడనుట యతిశయోక్తి యగునా? ఆయన కవిత్వములో నేవియో కొన్ని దోషము లుండిన నుండును గాక. ఆయన యభిప్రాయములతో నందఱు నేకీభవింపక పోయిన బోవుదురు గాక. ఆయనను మించిన కవులును బండితులు నుండిన నుందురు గాక. కాని, యేవిషయమునందైనను ప్రజా ప్రబోధము గలిగించి గ్రంథరచనా కౌశలములో నాతని కాతఁడే సాటి యని భావించుచున్నాను. సంస్కృతాంధ్రభాషా వైదగ్ధ్యమునకు దోడుగా నాంగ్లవాఙ్మయ పరిశోధనము కుదిరియుంటయే, వీరేశలింగము గారి భాషానూత్నపథ గమన ప్రావీణ్యమునకు బ్రధాన హేతువని పలుకవచ్చును.

ఆంగ్ల ప్రభుత్వము క్రింద నుండుట నింద్యమనువారున్నారు గాని, ఆంగ్ల వాఙ్మయ పఠనము దూష్యమనువారున్నారా? షేక్స్పియరు నాటకములు, మిల్టను కావ్యములు, స్కాటు నవలలు, ఎడిసను వ్యాసములు, స్పెన్సరు విమర్శనాస్త్రములు, కూపరు లేఖలు, బర్కు ఉపన్యాసములు, బెంజామిన్ ఫ్రాంకులిను స్వీయచరిత్ర మొదలగు నాంగ్లభాషా భూషణములు సర్వజనానందకరములై, జగదుపకారకంబులై తనరుచున్న వనరాదే? వీరేశలింగము గారట్టి గ్రంథరాజము లెఱింగి, మన యాంధ్ర వాఙ్మయమునకు గూడ నట్టి సొమ్ముల జేకూర్ప బూనుకొనిరి. వానిలో "స్వీయచరిత్ర" యొక్కటి యని నిక్కముగ నాకు దోచుచున్నది.

పూర్వ మట్టి స్వీయచరిత్రలు వ్రాయు పద్ధతి యున్నదనుటకు నిదర్శనములు గాన్పింపవు. అది కేవల పశ్చిమదేశ సాంప్రదాయము. మహాపురుషుల జీవితచరిత్రలితరులు వ్రాయుట యెంత లోకోపకారకమో, వారు తమంతట దాము స్వీయచరిత్రల దెలుపుట యంత ప్రయోజనకరమే. ఈపద్ధతి "స్వగుణ ప్రకటనము" Self-advertisement) అని దూరుట న్యాయము గాదు. ఒక పురుషపుంగవుఁడే కష్టసుఖము లొందెనో, సంస్కరణ యాత్ర నెట్లు నెరవేర్చెనో, జ్ఞానోదయ భాగ్య మెట్లు పడసెనో, యితరులకు జేయవలసిన స్వానుభవ జన్యోపదేశ మెట్టిదో, స్వయముగ లోకుల కెఱిగించుట—తండ్రి ప్రియకుమారుల కిచ్చు ధన ధాన్యాదిక వస్తుసంచయము కంటె మేలైనది.

నాకు దెలిసినంతవఱకు, వీరేశలింగము గారి స్వీయచరిత్ర తప్ప మఱెవ్వరి స్వీయచరిత్రము నాంధ్రములో లేదు. ఆంధ్రేతరులైన సుప్రసిద్ధుల స్వీయచరిత్రలైనను తెలుగు భాషలోనికి దేబడినట్లు కాన్పింపదు. వంగభాషలో వ్రాయబడి, పిదప నాంగ్లీకరింపబడిన మహర్షి దేవేంద్రనాథ ఠాగూర్ స్వీయ చరిత్ర తెనిగింపబడుట యావశ్యకమని తద్గ్రంథమే తెలుపుచున్నది. కావున, నా నేర్చినట్లు దాని నెల వేర్ప బూనితిని. ఇతరు లెవరైన నింతకుమున్నే, యాపుస్తకము నాంధ్రీకరించి యున్నచో, వందన పూర్వకముగ నాయుద్యమము మానుకొందును.

దేవేంద్రనాథుఁడు "మహర్షి" బిరుదాంకితుఁడనియు, నిప్పుడు జగద్విఖ్యాత ప్రఖ్యాతిగన్న రవీంద్రకవీంద్రుని తండ్రియనియు జెప్పినచో, నాతని చరిత్ర—ముఖ్యముగా స్వవిరచితమైనది—యెట్టిదైయుండునో వేఱె నుడువవలయునా?

నేను బ్రహ్మమతావలంబకుడను గాను. ఆయన బ్రహ్మసమాజ శిరోమణి, ఐనప్పటికిని, ఆయన జీవితము నాహృదయము నాకర్షించినది. అందలి గుణవిశేష మాంధ్రసోదరులెల్లరు దప్పక తెలిసికొనదగినది. అమ్మహనీయుని మానస నభోమండలమున జ్ఞాన సూర్యోదయ మెట్లయ్యెనో తెలుపు భాగమొక ప్రశస్తమగు నవల (Novel) వలె మనోహరమై, యెన్నిసారులు చదివినను నాకు దనివి గలిగింపలేదు. రాబోవు వారపు బత్రికలో గొంత చవిచూపింతును.

మహర్షి స్వీయచరిత్రమంతయు దెలుగు చేసి, యిప్పుడు ప్రకటింపలేను. కొన్ని యార్థిక బాధ లడ్డపడుచున్నవి. కాని, దయామయుడగు పరమేశ్వరు డెన్నడైన నా మనోరథ మీడేర్పకుండునా?

పిఠాపురము,
౨౦—౧౧—౨౭.

జనమంచి సీతారామస్వామి,
ఆంధ్రవ్యాస రచనోపాధ్యాయుడు,
ఆర్. సి. హెచ్. హైస్కూలు.

# కాలమహిమ.

—:o:—

సీ. కలు ద్రావి మత్తెక్కి కాని చేయ్వు లొనర్చి
 చెడ నేటి కక్కటా క్షితితలమున
పెద్దల దూషించి పెల్లు గొనుట జూడ
 కొఱవి తోడుతఁ నెత్తి గోకికొనుట
మును దుర్మదమ్మున మునుల మోసము సేయ
 నెంచిన వాతాపి యిల్వలుడొక్కొ
నరజన్మ మెత్తియు సరియైన దారి ద్రొ
 క్కక తామసమున దుష్కర్మ సల్పి

గీ. దండధరు లోకమందున నుండు ఘోర
నరక బాధల పాల్పడి నరపశువు వి
ధాన నుండగ నేల సత్వగుణుల యెడ
మాఢ్యమును జూప బోకుమో మందబుద్ధి.

గీ. ఒడలు గానక పెద్దల పెడసరమున
దిట్ట నేటికి నక్కటా కట్టిడి వయి
కుజన మైత్రిని జేసి యుక్కుటిల వాక్య
ములను బల్కెదో దుర్మతీ మొగ్గ మింక.

గీ. పెద్దలన వినయము జూపి పేదల పయి
నెనరు జూపించు టది మేలి గొనము గాని
యేండ్లు వచ్చిన మాత్రాన నేమి ఫలము
పృథ్వి కాకమ్ము చిరము జీవించు గాదె?

గీ. అరయ వయసున మనల వాయసము మించు
నేండ్లు వచ్చిన ఫలమేమి యీక్షితిపయి
మద్యపాన మొనర్చి దుర్మదము బెంచి
లాతి వారల హింసింప లచ్చనంబె?

గీ. అరయక్షితిలోన జాత్యంధు నంధుఁడనుట
కంటె ద్రవిణ మదాంధత కనులు గాన
కుండ వర్తించు వాని నంధుండనంగ
జెల్లు నీవాక్య మెప్పుడు పొల్లుగాక,

సీ. ఆకాశ పంచాంగ మనరేల నిద్రమా
 ని కుతూహలమున జెప్పుకొను వారు
తమ ప్రవర్తనము సుంతయు నెఱుంగగ లేక
 సాధుజనుల గేలి సల్పువారు
మద్యపానమ్మున మత్తెక్కి పెద్దల
 కరము దిట్టుచు వీథిఁ బొరలువారు
పనిపాటలను మాని బలు కావరమ్మున
 పెరవారి చివ్వకు బిలుచువారు

గీ. నై వెలసినారు కుజనులు భావికాల
మెట్లు వర్తిల్లునో మన మెఱుగ వశమె
చెప్ప దలచిన పెక్కులు చిత్రము లిల
చాలు నిక నేమి జెప్పుదు కాలమహిమ.

అద్దేపల్లి కుటుంబరావు.

—

# లేఖలు.

—

## సాహిత్య సరస్వతి.

మాపుర వాస్తవ్యులును మా యాత్మీయ సోదరులును అగు మ॥ రా॥ రా॥ శ్రీ శిరిపి ఆంజనేయులవారు కలకత్తా యందలి నిఖిల భాగత సాహిత్య సంఘ విద్యాపీఠ పరీక్షలలో నుత్తీర్ణులైరని ఈవరకే తెలిసియుండెను. వారా పరిషత్తున సాహిత్య సరస్వతి యను బిరుదనామము నందినట్లు, పరిషత్సంఘ కార్యదర్శులగు బాబూ జ్ఞానేంద్ర కుమార । కావ్యార్ణవ వేదాంతరత్న గారి నుండి వచ్చిన, నేటి తంత్రివార్త విశదము చేసినది. పశ్చిమాంధ్ర మండలముల యందు ఇప్పటికి నీ బిరుదమందుటలో వీరే ప్రథములు.

ధర్మవరము. మద్దిపి హనుమంతప్పనాయుడు.

—

## శ్రీరాజా రామమోహనరాయిగారు, (అహింస.)

సంస్కృతమున హిందూవేదసారమును, పాలిభాషలో బౌద్ధమతమును, ఖొరానులో మహమ్మదీయ మతమును గ్రహించి సర్వమానవ భ్రాతృత్వమును, నేర్పు బ్రహ్మసమాజ స్థాపకులగు శ్రీరాజా రామమోహన రాయిగారు, మన దేశపు రాజప్రతినిధి శ్రీ శ్రీ విలియమ్ బెంటిక్ ప్రభువర్యుని సాహాయ్యముతో తోడి మానవులను దేవికి బలియిచ్చు భయంకర దురాచారమును, మరియు మృతిజెందిన భర్తల శవములపై బలవంతముగా భార్యలను చితిపైన త్రోసి తల్లులు కాలుచుండగా పిల్లలు నేడ్పించు సహగమనమును ఆపి భారతభూమిని కొంత శాంతిని ప్రసాదించినది దయగాక వేరే మున్నది.

ముదివేడు. శ్రీదయానంద సమాజకుడు.

—

# బ్రాహ్మసమాజము.

—:o:—

## కాకినాడ బ్రాహ్మసమాజము.

౨౦-౧౧-౨౧ ఆదివారము సాయంకాలము ఆరు గంటలకు బ్రాహ్మసమాజ మందిరములో ఉపాసన జరిగెను. శ్రీయుత వి. పెదంబరాజుగారు ప్రార్థన సలుపుటకు కారణాంతరముల చేత వీలుకానందున శ్రీయుత గూడపాటి సత్యనారాయణగారు ఉపాసన జరిపినారు. ప్రేక్షకులు కొందరు సమాజ సభ్యులు సమావేశమయిరి. ౨౭-౧౧-౨౧ ఆదివారం సాయంకాలము ౫-౩౦ గంటలకు సమాజ మందిరములో ఉపాసన జరుగును. శ్రీయుత కామరాజు హనుమంతరావుగారు ఉపాసన జరిపెదరు. తప్పక అందరు సమాజ సభ్యులు, సమాజమునం దభిమానము గల యావన్మంది దయచేయ ప్రార్థితులు.

వాడ్రేవు రామమూర్తి.

—

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, నవంబరు, ౨౬, ౧౯౨౧.

## సాధు సాంబశివరావు.

—:o:o:—

ప్రతి ధర్మోద్యమమునకు ప్రాణతుల్యమగు అంతరతత్వ మొకటి యుండి, దాని సహజ చిహ్నము లుగ, విజృంభణ విదర్శనములుగ కొన్ని బాహ్య కార్యములు వెలువడును. అంతర జీవనము వెంటనే కాన్పించదు. బాహ్యరూపము చూచిన తోడనే గోచరించును. కావున ప్రతి ఉద్యమము దాని బాహ్యాకారము తోడనే యైక్యము చేయబడి అది యంతయు కేవలము కార్యకలాపమె యని తలంపబడును. ఇది పొరపాటు. శరీరమునకు ప్రాణము ముఖ్యము. ప్రాణము పోయిన తోడన శరీరము శవమని పిలువబడును; ఏ కార్యము చేయుటకు అసమర్థముగ నుండును. ప్రాణ మున్నపుడె, శరీరమునకు శోభ, సౌందర్యము, సంచలనము. అటులనె యుద్యమమునకును అంతరతత్వము ప్రధానము, ఉద్యమతత్వము గ్రహించి అనుష్ఠించువారె ఉద్యమమును యథార్థముగ ననుసరించువారు. వారి మూలముననె ఉద్యమమునకు ఘనతయు వ్యాపనమును చేకూరును. బ్రాహ్మసమాజోద్యమము యొక్క అంతరతత్వ మెరిగి దాని యుద్దేశ విశేషము ను తన జీవన ద్వారమున తోడి సమాజ మిత్రులకును తదితరులకును వ్యక్తపరచి కీర్తిగాంచిన మహనీయుడు సాధు సాంబశివరావు.

ఆతడు మరణించిన దినము నవంబరు ౨౩ వ తేది యగుటచే, నాడు కాకినాడలోని స్నేహితులు కొందరు సమావేశమయి యాతని స్మరించి యాశ్వర ప్రార్థనలు సలిపిరి. ఆడంబరము లేని వాడగుటచే, అకాలమృత్యు వాతబడుటచే, పలువుర దృష్టిలోనికి వచ్చి గొప్పవాడని నుతింపబడక పోయినను, ఆతడు ధర్మనిరతికి, ఆత్మత్యాగమునకు, సాధుశీలమునకు ఎవరికిని తీసిపోక సాధు పుంగవులలో నొకడుగ పరిగణింప దగియున్నాడు. ఆంధ్రదేశమునందు బ్రాహ్మసమాజమునకు గౌరవఖ్యాతులను, అనుచరవర్గమును సమకూర్చిన కొలది ముఖ్యులలో ఆతడొకడు. ఆంధ్రదేశ బ్రాహ్మ్యులాతనియెడ భక్తిగలిగి యాతని వర్థంతి జరపుట యెంతయు సమంజసముగా నున్నది. ఈ సాధుపురుషుని చరిత్ర వినిన వారెల్లరు ధర్మాసక్తి బడయగల రనుటకు సందియము లేదు. ఆతని యాత్మబంధువులు వర్థంతి జరుపును ఆతని తోడి తమ ప్రేమాను బంధమును బలపరచు కొనుటయె గాక ఆంధ్రలోకమునకు ఒక యాదర్శ జీవనమును ప్రదర్శించిన వార లగుదురు.

సాంబశివరావు సామాన్య స్థితి గతులందు పుట్టి పెరిగెను. బందరులో విద్యాభ్యాసన కాలమున బ్రాహ్మసమాజ సభ్యుల సాంగత్య మబ్బి క్రమక్రమముగా తదభిమానియై అనుష్ఠానపరుడై ప్రచారకుడై తన జీవితమును దాని కొరకు ధారపోసెను. ఎఫ్. ఏ. ప్యాసు చేసెను. సంఘమున మంచి వివాహ సంబంధము కుదిరి, ఏ లౌకిక వృత్తి వలననైన మంచి యాదాయము కలిగి సుఖ సంపదలతో జీవించుటకు అవకాశముండియుండెను. అట్టి ప్రాపంచిక జీవనము నుండి మరలి ధర్మము కొరకె తన శక్తి సామర్థ్యముల నెల్ల వినియోగించెను. ధర్మజీవనమున అడుగిడినది మొదలు మరణపర్యంతము ధర్మమునందు తప్ప మరి దేనియందును దృష్టి నిలుపలేదు. బ్రహ్మవిద్య గరచుటకు కలకత్తాలో మూడు నాలుగు వత్సరములు, అమెరికాలో రెండు వత్సరములు గడపి అనేక శ్రమల సహించెను. లోకానుభవము బడయుటకు ఇంగ్లాండు, జర్మని మున్నగు దేశముల తిరిగి కష్టముల పాలాయెను. వివాహము చేసికొన వలెనను తలంపు సహితము పెట్టుకొనకపోయెను. ధర్మము కొరకు ఆతడు విడువని సుఖము లేదని చెప్పవచ్చును. ప్రచారక పదవి యొసంగబడి ముందెంతయు పాటుపడ నుండెను. అట్టి తరి సుమారు ముప్పది యవ యేటనె ౧౯౧౭ వ సం॥న ఈలోకమునుండి గొంపోబడెను.

**The Dharma Sadhani Press,**

COCANADA.

*All Kinds of Job work in English & Telugu Promptly and Neatly executed.*


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానే చెల్లింపవలెను.

## విజ్ఞప్తి.

ధర్మసాధనికి చందాదారులుగ నుండగలరని తమకు తోచిన వారి విలాసముల తెలుప ప్రతికాభిమానులకు ప్రార్థితులము. ధ. సం.





## ఫౌంటెన్ కలము.

1. "బ్లాకు బర్డు" ఫౌంటెన్ పేనా, 12 ct బంగారు పాళీతో రు. 3- 0-0
2. "హార్డు వేరు" ,, 14 ct ,, 2- 8-0
3. "శ్వాన్" ,, 14 ct బంగారు పాళీతో కలది. ప్రశస్తమైనది 5- 8-0
4. "వాటరుమెన్ ఐడియల్" ఫౌంటెన్ పేనా 14 క్యారట్ల బంగారు పాళీ కలది, మిక్కిలి నాణ్యము 7- 0-0
5. "ప్రిమియరు" ,, 14 ct బంగారు పాళీతో ,, 5- 8-0

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరిశోధించి చూచిన పిమ్మటనే పార్శిలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. వలయువారు ఈక్రింది అడ్రెసుకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపెట్టె నెం. **29**, కాకినాడ.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

వస్త్రములకు వేయు సువాసన ద్రవ్యములు:—మన మోహిని మనోరంజని, జగన్మోహిని, మదనవిలాసము, అక్బరు చిరాయి, షాజిహాన్, చిరాయి అని ఆరు విధములయిన వాసనలున్నవి. వీటిలో నొక్కొకటిని ఇప్పుడే పుష్పించిన పుష్పములవలెనే సువాసనగలవి. డినును I కి బుడ్డి I కి అ. 8, వి. పి. కెలవు I మొదలు 6 సీసాలవరకు అణాలు 8 ప్రత్యేకము.

కేసరిపవుడర్:—ఇదియొక విధమయిన ధరగల మేలయిన సుగంధ మిశ్రమము ఇందులో కొంచెము దెచ్చి నీళ్ళలోనైనను మంచి శ్రీగంధమునందు గాని చేర్చి శరీరమునకు పూసినయెడల అందరివల్లను మెప్పించెడు సువసన యిప్పించును. వివాహాము మొదలగు సకల సుభములకును దీన్ని తప్పక అవశ్యం వుపయోగించవలెను. దీనియొక్క సౌలభ్య పరిమళమును అనుభవించిన వారికే తెలియవచ్చును. గంధములో యీ శ్రేష్ఠమైన మిశ్రమును చేర్చినయెడల అత్తరు పన్నీరు కుంకుమపువ్వు మొదలగు వాసన ద్రవ్యములు చేరవలసినదే లేదు. వెల సీసా I కి అణాలు 8. I మొదలు 5 సీసాలవరకు వి. పి. కెలవు అణాలు 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక కారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. I మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0　వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనే వ్రాసుకొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. ౦-10-0.　డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమైన ముట్టుకట్టు మొదలగు నొప్పులను, రజోగర్భాశయములు అనేక కారణములచే జెడుటవలన నేర్పడిన వ్యాధుల నిది మొదలంటు రూపుమాపును. వ్యాధి నివారణమైన పిదప గర్భాశయమునకు మంచి బలము నిచ్చి గర్భోత్పత్తియు సుఖప్రసవమును దీని సేవవలన నేర్పడుచున్నది.　　వెల బుడ్డి 1 కి రు 0—14—0.

స్వర్ణవంగం:—శుక్లనష్టములను, స్వప్నస్ఖలనములను, బోగొట్టుటలో సంజీవి వంటిది. మఱియు చిరకాలపు సెగరోగములను ధ్వంసము చేయును.　　7 రోజుల మందు రు 4—0—0.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణముల చేతను చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చిడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను మేహవాత నొప్పులను నిర్మూలముజేయును. నోటిపూతలను, అపుడపుడు వచ్చు కండ్ల కలకలను బోగొట్టును.

వెల బుడ్డి 1-కి రు 3—0—0.　ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.　క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.<br>పండిత్ మదరాసు.　|　ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్ప్పన్ వీధి, జి. టి. మదరాసు.


**Reg. No. M. 1094.**
**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press Cocanada, by the Editor, K. Hanumanta Rao.

**To M. R. Ry.**　　**V. P.** *Rs.*　　*As.*




16　Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,